ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
# జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305





తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
గురువారం 14 మార్చి 2024 పేజీలు 8


## నిజామాబాద్‌లో పోటీకి
# ఎమ్మెల్సీ కవిత దూరం?

**ఇటు ఛాయలకు కూడా రాని కెసిఆర్ తనయ**

**అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసినా దక్కని ఫలితం**

**నిజామాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిపై తేలని వ్యవహారం**



**నిజామాబాద్, ,మార్చి 13, ప్రజాజ్యోతి :**
పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా అభ్యర్థులను ప్రకటించారు. బిఆర్ఎస్ మాత్రం మెల్లగా ప్రకటిస్తోంది. ఈ మిగతా2లో..





# పీ.ఎం సూరజ్ పోర్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 13:**
ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎస్సీ, ఓబీసీ, సఫాయి కర్మచారీ కుటుంబాల అభ్యున్నతి కాంక్షిస్తూ నూతనంగా నెలకొల్పిన ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్ ను బుధవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారా ప్రారంభించారు. సఫాయి కార్మికులకు బీమా పథకం అందుబాటులోకి తెచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర అధికారులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఓబీసీ, సఫాయి కర్మచారీలకు ఆర్థిక పరమైన తోడ్పాటును అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. అర్హులైన వారందరూ దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో ఈ పథకం ద్వారా యూనియన్ బ్యాంకు నుండి 173 మంది, తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి 135 మంది, స్త్రీ నిధి నుండి 475 మంది లబ్ధి పొందడం జరిగిందని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకుల నుండి రుణాలు ఎలా పొందాలనే విషయాలపై యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శివ కోటయ్య లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ రామ్ దాస్, ఆయా బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఏసిపి,ఆర్డీవోల
# దిష్టి భొమ్మ దగ్ధం

**ఫ్రెండ్లీ పోలీసింగ్ మరిచిన ఆర్మూర్ ఏసిపి, ముక్కల్ ఎస్సై.**

**ప్రజాపంథా నాయకుల అరెస్టులను ఖండించండి.**

**భీంగల్ పోలీష్ స్టేషన్ లోనే ఆహారం తీసుకోకుండా నిరసనకు దిగిన ప్రజా పంథా నాయకులు..**

**రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ పై ముక్పల్ ఎస్ఐ దురుసు ప్రవర్తనను నకు ఖండినకు సస్పెండ్ చేయాలి.**



**ఆర్మూర్ (ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13:**
ఆర్మూర్ డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి మోర్తాడ్, కమ్మర్పల్లి, భీంగల్ మిగతా2లో..

## అక్రమ మొరం తవ్వకాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి



**మాక్లూర్, ప్రజాజ్యోతి,మార్చి 13**
అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న మొరం మాఫియాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు.మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో మొరం మాఫియాపై నిజామాబాద్ సిపి కల్మేశ్వర్ మిగతా2లో..

# గుట్కా దందాతో అక్రమ సంపాదన

## మహారాష్ట్ర నుంచి చాటుగా తరలింపు



**నిజామాబాద్, ,మార్చి 13, ప్రజాజ్యోతి :**
ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్క వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు చేసింది. ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. మహారాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మిగతా2లో..

# నిజామాబాద్‌లో పోటీకి ఎమ్మెల్సీ కవిత దూరం?

(మొదటిపేజీ తరువాయి..)
రెండు పార్టీలకు అధిష్టానం ఢిల్లీలో ఉండడంతో కాస్తా ఆలస్యం అవుతోంది. కానీ కెసిఆర్ తన అభ్యర్థులను ప్రకటించడంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. అసెంబ్లీకి మాత్రం ఏకంగా అభ్యర్థులను ప్రకటించిన జోరు..పార్లమెంట్ ఎన్నికల్లో కానరావడం లేదు. ఆచితూచి ప్రకటిస్తున్నారు. కొండరైతే వద్దు మొర్రో అంటున్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ కవిత పోటీ చేయదనే సంకేతాలు వెలువడుతున్నాయి.ఆమె స్థానంలో ఎవరు నిలబడతారన్నది కూడా సమాధానం లేదు. నిజామబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది సస్పెన్స్‌గానే ఉంది. మొత్తంగా కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు ఎన్నికల బరిలో ఉండటం లేదని స్పష్టమయింది. నిజామాబాద్ నుంచి 2014లో గెలిచిన కవిత.. 2019లో ఓడిపోయారు. ఈసారి అక్కడే పోటీ చేసేందుకు గతంలో సన్నాహాలు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఒక్కసారిగా వెనకడుగు వేశారని అర్థం అవుతోంది. ఇప్పుడు పోటీచేస్తే ఓటమి ఖాయమని ఆమె భావిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపిల నుంచి పోటీ తట్టుకోవడం కష్టమనే వాదనలు ఉన్నాయి. అందుకే ఆమె ఎక్కడా పోటీ గురించి మాట్లాడటం లేదు. అంతే కాదు నిజామాబాద్ బీఆర్ఎస్ వ్యవహారాలు కూడా చూసుకోవడంలేదు. పూర్తిగా తన తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతంపైనే దృష్టి పెట్టారు. తాను చేసే కార్యక్రమాలు పూర్తిగా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు. లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో కూడా కవిత ఎక్కడా కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడితో కాలక్షేపం చేస్తున్నారు. అందుకే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అధినేత నిర్వహించిన కీలక సమావేశాల్లో సైతం ఆమె కనిపించలేదు. కవిత పార్లమెంటు ఎన్నికల్లో నిలబడాలంటే ఆమె సొంత నియోజకవర్గంగా చెప్పుకునే నిజామాబాద్ నుండే బరిలో దిగుతారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ఆమె ఉమ్మడి నిజామాబాద్ లోనే ఎక్కువగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కానీ అక్కడ 9 అసెంబ్లీ సెగ్మెంట్లకు గానూ కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. 2018 ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవగా, యల్లారెడ్డిలో కాంగ్రెస్ గెలిచింది. అనంతరం ఆ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గులాబీ గూటికి చేరారు. కానీ ఈసారి కేవలం రెండు స్థానాలకే బీఆర్ఎస్ పరిమితం అయింది. 2018 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవని బీజేపీ 3 సీట్లు, కాంగ్రెస్ 4 సీట్లు గెలుచుకుంది. అంతేకాదు కామారెడ్డిలో సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిలు సైతం బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించడంతో స్థానిక ఓటర్లలో బీజేపీపై విశ్వాసం పెరిగిందన్న అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావం పార్లమెంటు ఎన్నికల్లోనూ ఉంటుంది. దీంతో ఉమ్మడి నిజామాబాద్ వ్యాప్తంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండే ఛాన్స్ ఉంది. ఈ సమీకరణాలన్నీ అంచనా వేసుకున్న తర్వాత పోటీకి దూరంగా ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడం లో కవితే కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా మార్చారు. మరోవైపు కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపున రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న జీఓ 3ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం బీసీ సంఘాలతో కూడా జాగృతి తరఫునే సమావేశం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికలు వస్తున్నందున అక్కడ నిలబడ బోయే అభ్యర్థి కోసం కూడా కసరత్తు చేయడం లేదు. దీంతో రాజకీయం విషయంలో కవిత తన సొంత బాటను ఎంచుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడటంతో కారు పార్టీ డీలా పడింది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్‌లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించేవారు. తాజా పరిణామాల్లో ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేయించడానికి కూడా కేసీఆర్ సిద్ధంగా లేరని అంటున్నారు. ఓటమి భయంతో కేసీఆర్ కూతుర్ని నిజామాబాద్‌లో పోటీ చేయించడం లేదని, దమ్ముంటే పోటీ చేయించాలని రేవంత్ రెడ్డి భద్రాచలంలో సవాల్ విసిరారు. బీఆర్ఎస్ – బీజేపీ మధ్య లోపాయికారిక ఒప్పందం ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. లిక్కర్ స్కామ్ లో కవితని అరెస్ట్ చేయకపోవడానికి కూడా కారణం అదేనంటూ బలంగా వాదిస్తున్నాయి. ఇక అందులో భాగంగానే నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కి మేలు చేకూర్చుదానికి కవితని పోటీలో ఉంచడం లేదని అంటున్నారు. ఓ డమ్మీ క్యాండిడేట్ ని నిలబెట్టి, బీజేపీకి రహస్య మద్దతు ఇస్తారనే టాక్ నడుస్తోంది, దీన్ని రేవంత్ రెడ్డి హైలెట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఆర్మూర్ ఏసిపి,ఆర్డీవోల దిష్టి బొమ్మ దగ్ధం

(మొదటిపేజీ తరువాయి..)
మండలాల మీదుగా నేషనల్ హైవే మంజూరు అయింది. ఈ రహదారి నీ ప్రస్తుతం ఉన్న రహదారి ద్వారా కాకుండా పంట పొలాలకు నష్టం జరిగే విధంగా సేద్యం చేస్తున్న పొలాల నుండి రోడ్డు వేయడం ద్వారా నష్టం జరుగుతుందని, రైతులు నష్టపోతారని గత కొన్ని రోజులుగా రైతులు ధర్నాలు చేస్తే దానికి మద్దతుగా సీపీఐ ఎం ఎల్ ప్రజాపంథా పార్టీ నిలబడితే,ఆర్డీవో ప్రజాభిప్రాయ సేకరణ అంటూవారి సమక్షంలో సమావేశం నిర్వహించిన సందర్భంలో వారికి అండగా వెళ్లిన సిపిఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులను ఆర్డీఓ రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేస్తూ ,పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ..ఆర్మూర్ ఏసిపి,ఆర్డీవో అధికారులు నాయకులను పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య కావున దీన్ని వ్యతిరేకిస్తూ ఆర్మూర్ సిపిఐ ఎంఎల్ సబ్ డివిజన్ నాయకులు.. ఏసిపి,ఆర్డీవో గారి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ నాయకులు ఆకుల గంగన్న, అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. ఇప్పటికే మోర్తాడ్ ,కమ్మర్పల్లి, ప్రాంత రైతులు రైల్వే కోసము వరద కలువ,కోసము తమ భూములను త్యాగం చేసి నష్టపోయినప్పటికీ ఇప్పుడు నేషనల్ హైవే పేరు మీద వారి భూములను కూడా అక్కడి నుండే సేకరిస్తామని అనడంతో ఆ విషయాన్ని వాళ్ళు వ్యతిరేకిస్తూ ఊరు మధ్య నుండి పాత రోడ్డు నే నేషనల్ హైవేగా చేసుకోమన్న కూడా చేసుకోకుండా ఒక నియంత ఆదేశాలతో, వాళ్ళు అన్నదే కావాలి అనే ఒక అనలోచలన తో అధికారులు అదే ధోరణితో వాళ్లు పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న విధంగా ప్రజల మాటలు పట్టించుకోకుండా రైతుల బాధను పట్టించుకోకుండా చేస్తున్న విషయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాపంథా సిపిఐ ఎంఎల్ నాయకులు వారికి అండగా నిలబడితే వారిని అరెస్టు చేయించడం, దుర్భాసలాడించడం జరిగింది, అదే విధంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పంట రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్ పై ముక్కల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చాలా దుర్భసలు అడటం, ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి విరుద్ధంగా ఫ్రెండ్లీ పోలీస్ అంటే ప్రజలను తిట్టడం ప్రజలను అణిచివేయడం అనే చందంగా చేయడం జరిగింది, ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)కూడా అల చేయడం ఇది పూర్తిగా అప్రజాస్వామ్య వ్యతిరేకమని వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ సంఘటనలు వ్యతిరేకిస్తూ పోలీసులు వెంటనే సిపిఎంఎల్ ప్రజాపంథా నాయకులకు క్షమాపణలు చెప్పాలి వారి మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలి వారిని విడుదల చేయాలని అన్నారు , అదేవిధంగా భీంగల్ పోలీస్ స్టేషన్లో ఈ అరెస్టును నిరసిస్తూ ఆహారం తీసుకోకుండా స్టేషన్లోనే నిరసన వ్యక్తం చేస్తున్నరని అన్నారు ఆర్మూర్ కేంద్రంలో వారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిడిఎస్యూ మండల అధ్యక్షులు ప్రణయ్,సిద్ధార్థ ,మహేష్, రిసెంద్ర, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మొరం తవ్వకాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

(మొదటిపేజీ తరువాయి..)
ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి అధ్వర్యంలో సిబ్బందితో కలిసి బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు.అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న 2 జెసిబిలు 21 టిప్పర్లను సీజ్ చేశారు.అక్రమ మొరం తవ్వకాలపై స్థానిక పోలీస్ ఠాణాలో పిర్యాదు చేసి వాహనాలను అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి తెలిపారు.



## గుట్కా దందాతో అక్రమ సంపాదన

(మొదటిపేజీ తరువాయి..)
ఇక్కడి వారికి పాన్, గుట్కా బాగా అలవాటు. అందుకే పక్కనున్న మహారాష్ట్ర నుంచి గుట్కా ప్యాకెట్లు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేవారు. గుట్కాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘాపెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు చేపట్టింది. అయితే మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నా, వ్యాపారాలు ఆగడం లేదు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడం తో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇ టీవల భారీ ఎ త్తున గుట్కా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుబడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు 750మంది గైర్ హజర్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 13:
మొదటి సంవత్సరం గణిత శాస్త్రం, రసాయన శాస్త్రం పరీక్షల్లో జిల్లాలో బుధవారం ఇద్దరు విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా, 750 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు మరో రెండు కళాశాలలు ఇంటర్ బోర్డ్ స్క్వాడ్ బృందంతనిఖీ చేశారని తెలిపారు. కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి కాపీ చేస్తుండగా మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని, అలాగే నిజామాబాద్ పట్టణంలోని సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల్లో ఒక విద్యార్థిని కాపీ చేస్తుండగా పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు.ద

జిల్లాలో ఈరోజు 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను ఇంటర్ బోర్డ్ స్క్వాడ్, జిల్లా పరీక్షల నిర్వాహణ కమిటీ, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 50 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 36 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ 4 కళాశాలలు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్దిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 7 పరీక్ష కేంద్రాలను, హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 25 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 18,825 మంది విద్యార్థులకు గాను 18,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి. ప్రభాకర్ మరియు ఉద్యమ నాయకులను బేశరతుగా విడుదల చేయాలి

### భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా ఆందోళన చేస్తున్న ఉద్యమ నేతల అరెస్టులను ఖండించండి

### బి.మల్లేష్. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

**బోధన్ మార్చ్ 13(ప్రజా జ్యోతి )**

మోర్తాడ్ లో రోడ్డు విస్తీర్ణంలో భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా ఆందోళన చేస్తున్న ఉద్యమ నేతలను అరెస్టు చేసిన సందర్భంగా ఉద్యమ నేతల పట్ల దురుసుగా ప్రవర్తించిన బీంగల్,ముప్కాల్ ఎస్సైలను సస్పెండ్ చేయాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ డిమాండ్ చేశారు బుధవారం నాడు మోర్తాడ్ లో అరెస్టు చేసిన సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ తో పాటు బి.దేవారం, ఎం.ముత్యన్న, ఎస్. సురేష్, ఎం. సత్యక్క, నరేందర్ లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని పోలీస్ స్టేషన్లో కలవటానికి వెళితే కలవనీయడం లేదని అరెస్టు సమయంలో ఉద్యమకారుల పట్ల అమర్యాదగా మాట్లాడా రని ఎస్సై హరిబాబును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ కార్యదర్శి పదాల శంకర్, సుల్తాన్ సాయిలు, జి సీతారాం, సి. హెచ్. గంగారా, ఇర్షద్, కాజా తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం వల్ల అదుపు తప్పిన ఇసుక ట్రాక్టర్



**బోధన్ .మార్చ్ 13(ప్రజా జ్యోతి )**

బోధన్ మండలం సిద్దాపూర్ నుండి బోధన్ వైపు ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ అతివేగం వలన అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన శ్రీనివాస్ క్యాంప్ సమీపంలో చోటుచేసుకుంది. డ్రైవర్ అతివేగం ఆజాగ్రత్త వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాద సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అతివేగంగా వెళుతున్న వాహనాలపై చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహన దారులు కోరుతున్నారు.

## ఆర్మూర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్టీసీ మంత్రి చిత్రపటానికి పాలభిషేకం.

### ఆర్మూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ వెల్లడి.

ఆర్మూర్ పొన్నాల(ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13: ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు, రాష్ట్ర ఆర్టీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి ఆర్టీసీ ఉద్యోగులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు 21శాతం పిఆర్సి ప్రకటించడం పట్ల సుమారు 53,000 మంది సిబ్బందికి మరియు కార్మికులకు లబ్ధి చేకూరిందని కార్మికులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆర్మూర్ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ షేక్ మున్ను, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు



సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఆర్టీసీ కార్మికులు సిబ్బంది పక్షాన ఎప్పుడూ ఉంటుందని చెప్తూ ఆర్టీసీ ఉద్యోగులకు సుమారు 4000 నుండి 7000 రూపాయల వరకు ఒక్కొక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ షైక్ మున్ను, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, శ్యాం గౌడ్, సాజిద్, నల్ల రవీందర్ రెడ్డి, జిమ్మీ రవి,భూపేందర్,నటరాజ్, అభినవ్, భగత్ పిట్టు,ఎస్ కే బబ్లు, మోయిన్, ఆర్మూర్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్పొరేషన్ లు ఏర్పాటుతో బీసీ కులాల వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారు.

**కోటగిరి, మార్చి 13, ప్రజా జ్యోతి.**



కోటగిరి మండల కేంద్రంలో కార్పొరేషన్ లో ఏర్పాటుతో బీసీ కులాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని బీసీ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 బీసీ కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ క్యాబినెట్లో తీర్మానించడంపై బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేసి చౌరస్తాలో టపాకాయలు కాలుస్తూ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు, వీరశైవ లింగాయత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ ,యాదవ ,కురుమ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్ ,మేరు, గంగాపుత్ర ,ఆర్యవైశ్య ,ఏకలవ్య, 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో బీసీ కులాల ఐక్యతతో పాటు అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వాలు బీసీ కులాలను రాజకీయంగా ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని కానీ రేవంత్ రెడ్డి కాపులను ఇతర బీసీ కులాలను అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. బీసీ కులాలు రాబోయే రోజుల్లో ఆర్థికంగా సామాజికంగా విద్యారంగం ఇతర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు. కార్పొరేషన్ల ఏర్పాటు అభివృద్ధికి చిహ్నం అని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సాహసోపేతమైన నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు గంగాధర్ దేశాయ్, రాజేశ్వర్ పటేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టం మనోహర్ , మాజీ వైస్ ఎంపిపి వల్లెపల్లి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తెల్ల రవికుమార్, మోత్ పేట రాజయ్య, మక్కయ్య, కూచి శ్రీనివాస్ ,బర్ల మధు, తెల్ల చిన్న అరవింద్, గర్దాస్ ఆనంద్ ,పెద్ద కాపు శ్రీకాంత్ ,కూచి సాయిబాబా, ఎడ్డెడి శంకర్, ఎడ్డడి గంగారం ,కాంగ్రెస్ నాయకులు సలీం ,అయూబ్, అనంత విట్టల్ ,జలాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**సిరికొండ, మార్చ్ 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

భారత జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినన్ని పురస్కరించుకుని భారత జాగృతి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో కేక్ కట్ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి,ప్రైమరీ పాఠశాల,భవిత కేంద్రంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రూరల్ నియోజకవర్గ జాగృతి నాయకులు మల్లెల సాయి చరణ్ భగవంతుణ్ణి వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ జాగృతి నాయకులు మల్లెల సాయి చరణ్, ఎంపీపీ సంగీత రాజేందర్, వైస్ ఎంపీపీ తోట రాజన్న,రూరల్ జాగృతి నాయకులు సంతోష్, రాము, భాస్కర్, రాహుల్, ఇమ్రాన్, దాస్, అన్వర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, నర్సారెడ్డి,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాదాల సంతోష్ పటేల్,బిఆర్ఎస్ నాయకులు మహేష్, సతీష్, రాకేష్, బాల్ రాజ్, గంగాధర్,జాగృతి నాయకులు ప్రేమ్, నగేష్, జలం, సందీప్, ఇమ్రాన్, రూపేష్,సాయిరాం, నగేష్, భరత్, విగ్నేష్ ,భాను, గంగరాజ్,జేశ్వంత్, సౌమిత్, రాకేష్, రాజు, గిరీష్, బన్నీ, లడ్డు,చరణ్ , బన్నీ, నితిన్, పులిరెడ్డి, బాలయ్య, లింబద్రి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.ద

## కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి ని గౌరవ ప్రదంగా కలిసిన ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు..



**ఆర్మూర్ పొన్నాల(ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13:**

ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సెక్రెటరీ విద్య ప్రవీణ్ పవార్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి గారిని గౌరవప్రదంగా కలిశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సమస్యల పైన చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తనని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్మూర్ ప్రాంతంలో పాఠశాలల విద్య బలోపేతానికి మనమందరం కలిసికట్టుగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కోశాధికారి స్టాలర్స్ వేణు,సలహాదారులు కాంతి గంగారెడ్డి, మానస గణేష్,జెంటిల్ కిడ్స్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించడం హర్షనీయం..

### మాజీ నగర మేయర్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత..

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 13: మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించడం హర్షనీయం అని తెలంగాణ మున్నూరు కాపు కుల బంధువుల ఆకాంక్ష ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మున్నూరు కాపు కుల బంధువుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని నగర మాజీ మేయర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత, రాష్ట్ర కార్యదర్శి లింగం అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగానగర మాజీ మేయర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత మాట్లాడుతూ..మున్నూరు కాపుల ఆకాంక్ష అయినటువంటి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఫైనాన్స్ కార్పొరేషన్ వలన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఎదిరి చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రివర్గానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు నిధులు ఇవ్వాలని, నిధులు ఉంటేనే మున్నూరు కాపుల అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. 60 లక్షలకు పైగా ఉన్న మున్నూరు కాపుల కార్పొరేషన్ కోసం 500 కోట్లు ప్రకటించాలని కోరారు. మున్నూరు కాపులు అంటేనే సేవ దాతలని, వ్యవసాయాన్ని నమ్ముకుని, దేశ ప్రజల కడుపు నింపేది మా కులస్తులని, కులవృత్తిని నమ్ముకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మున్నూరు కాపుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి లింగం మాట్లాడుతూ..దశాబ్ద కాలంగా కార్పొరేషన్ కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే లను, ఎంపీ లను మంత్రులను కలవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నిమిత్తం ప్రకటించడం కాకుండా నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బాజిరెడ్డి జగన్, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు ఆకుల లలిత తో పాటు రాష్ట్ర , జిల్లా కార్యవర్గం ఎన్నో సమావేశాలు ఏర్పాటు చేసి కార్పొరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆకుల శ్రీశైలం, ఎండల ప్రసాద్, చింతకాయల రాజు, కిషన్ రెడ్డి, భూపతి, నరేష్, ప్రవీణ్, మహేష్, భోజరాజు, కర్క రమేష్, జెట్టి గోవిందరాజ్, శ్రీకాంత్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 13:** ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి" నూతన వినియోగదారుల కమిటీ ఏర్పాటును, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ప్రకటించారు. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినం (15 వ తేదీ మార్చి) పురస్కరించుకుని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గా పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు గా వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి గా సందు ప్రవీణ్, కోశాధికారి గా మహదేవ్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు గా కె. సాయి కుమార్, పి. ప్రవళ్ళిక, కార్యవర్గ సభ్యులు గా బానోతు సందీప్ లను నియామించడం జరిగిందన్నారు.. ఇట్టి కార్యవర్గం అధ్వర్యంలో వివిధ వినియోగదారుల సమస్యలు నాసిరకం ఔషదాలు, తూనికలు కొలతలు లో మోసాలు, ఆహార కల్తీ, రశీదు లేని జీరో వ్యాపారం, హల్ మార్కింగ్ విధానం, వెండి ఆభరణాలలో సగం శాతం వరకు కల్తీ, అంగన్వాడీ లలో పౌష్టికాహారం, కల్తీ విత్తనాలు, పురుగు మందులు, విచ్చలవిడి మైనింగ్ వల్ల పర్యావరణ సమస్యలు తదితర అంశాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్ లు తెలిపారు. పాఠశాల స్థాయిలో వినియోగదారుల క్లబ్బులు, స్టాండర్డ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్య వంతులను చేయనున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా పాలలో హాని కరమైన కల్తీ సమస్య ను ఆహార కల్తీ నిరోధక శాఖ నిర్లక్ష్యం చేయడం పై ఇక నుండి వినియోగదారుల నూతన కమిటీ అధికారులను అప్రమత్తం చేయనున్నదని కమిటీ సభ్యులు తెలిపారు.

## యాదవ, కురుమ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 13:** యాదవ,కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి మండలి కి ధన్యవాదములు తెలుపుతూ నగర అధ్యక్షులు కేశ వేణు అదేశాలతో బుధవారం రోజు కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ప్రజా పాలన లో యాదవులు కురుమలు రాజకీయంగా పారిశ్రామికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన భాగంగా మాట ఇచ్చినం మాట తప్పం అని బడుగు బలహీన వర్గాలు ఆశ జ్యోతిగా తెలంగాణ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జోగినిమల్లేష్, తిరుపతి, శంకర్, సుధాకర్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ రాకేష్ రెడ్డి సినిమా డైలాగులు మార్చుకో..

### దమ్ముంటే నియోజకవర్గానికి నిధులు తీసుకురా..?

### అభివృద్ధికి సహకరించు.. లేదా నియోజకవర్గంలో తిరుగనీయం ఖబర్దార్.

### ప్రెస్ మీట్ లో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్.



**ఆర్మూర్ పొన్నాల(ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13:** ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పివిఆర్ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఀఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ.. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మిమ్మలి ప్రజలు అభివృద్ధి చేస్తారని గెలిపిస్తే మీరు మాత్రం సినిమా డైలాగులు కొడుతూ పబ్బం గడుపుతున్నారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని మీడియా ద్వారా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని హెచ్చరించారు. బిడ్డ రాకేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల గురించి ఇష్టానుసారంగా మాట్లాడతే నీకు పుట్టగతులు ఉండకుంట చేస్తామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. నీకు దమ్ము ఉంటే నిధులు తీసుకురావాలని లేకపోతే అభివృద్ధి కి సహకరించాలే తప్ప తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శిస్తే ఆర్మూర్ నియోజకవర్గంలో మా యువజన కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని తిరగకుండా చేస్తాం అని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశానికి హాజరై టౌన్ ప్రెసిడెంట్ విజయ్ అగర్వాల్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ తిర్మన్ పల్లి నవనీత్ నియోజకవర్గ నాయకులు ఏడ్డిగారినిఖిల్ తోపారం భగత్ శ్రవణ్.రాజ శేఖర్,గుండు హరీష్,అల్జా పూర్ కిరణ్, వినోద్.శుశాంత్.తదితరులు పాల్గొన్నారు

# ఎన్.సీ.ఎస్.ఎఫ్ ను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

### ఫ్యాక్టరీ యంత్రాలు, స్థలాల పరిశీలన

### రైతులు, రైతు నాయకులతో భేటీ



**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 13:** సారంగాపూర్ లోని నిజామాబాద్ సహకార చక్కర కర్మాగారాన్ని బుధవారం నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. ఈ ఫ్యాక్టరీలోని యంత్రాలను, ఫ్యాక్టరీకి చెందిన స్థలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రైతులు, రైతు నాయకులతో భేటీ అయ్యారు. కర్మాగారం పునరుద్ధరణ విషయమై రైతుల అభిప్రాయాలను సేకరించారు. 2008 – 2009 సీజన్ నుండి మూతబడిన సహకార చక్కర ఫ్యాక్టరీని ప్రభుత్వం సహకార రంగంలోనే కొనసాగించాలని రైతు ప్రతినిధులు కోరారు. ప్రభుత్వం తోడ్పాటును అందిస్తే ఫ్యాక్టరీ పరిధిలోని రైతులు చెరుకు పంట పండించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు వీలుగా ప్రభుత్వం పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ కమిటీ గత నెల చివరి వారంలో వాస్తవ పరిస్థితుల అధ్యయనం కోసం బోధన్ లోని నిజాం షుగర్ కర్మాగారాన్ని సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాను నిజామాబాద్ సహకార చక్కర ఫ్యాక్టరీని సైతం పునరుద్ధరించాలని సబ్ కమిటీతో పాటు ముఖ్యమంత్రిని సైతం కోరడం జరిగిందన్నారు. దీంతో ఎన్.సీ.ఎస్.ఎఫ్ స్థితిగతులపై నివేదిక అందించాలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇందులో భాగంగానే కలెక్టర్ తో కలిసి తాను క్షేత్రస్థాయిలో కర్మాగారాన్ని సందర్శించడం జరిగిందన్నారు. రైతుల భాగస్వామ్యంతో సహకార రంగంలో కొనసాగిన ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయబోమని, తిరిగి దీనిని ఎలా నడిపించాలనే విషయమై అన్ని అంశాలను కూలంకషంగా పరిశీలించి ప్రభుత్వం సహేతుక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఇప్పటికే ఎన్.సీ.ఎస్.ఎఫ్ స్థితిగతుల గురించి రైతు ప్రతినిధులతో సమావేశమై వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపామని అన్నారు. రైతుల అభిప్రాయాలను పొందుపరుస్తూ, వాస్తవ పరిస్థితులతో కూడిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోపు ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. ఈ ఫ్యాక్టరీ విషయమై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఎన్.సీ.ఎస్.ఎఫ్ కు చెందిన పూర్తి వివరాలను రెండు రోజుల్లో తనకు నివేదించాలని కలెక్టర్ కర్మాగారం ఇంచార్జ్ ఎం.డీ రవిని ఆదేశించారు. ఫ్యాక్టరీని సందర్శించిన వారిలో నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, శ్రీరాందత్తు, రైతు సంఘాల ప్రతినిధులు సాయరెడ్డి, గంగారెడ్డి, ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# ధర్నా చౌక్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సీ.పీ

**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 13:** జిల్లా కేంద్రంలో నూతనంగా కేటాయించిన ధర్నా చౌక్ స్థలాన్ని బుధవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. ప్రజా సంఘాలు, వివిధ పక్షాల వారు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు తెలిపేందుకు వీలుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదురుగా సుమారు వేయి చదరపు గజాల స్థలాన్ని జిల్లా యంత్రాంగం ధర్నా చౌక్ కోసం కేటాయించింది. ఈ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాల వారు తమ నిరసన తెలియజేసేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఓల్డ్ కలెక్టరేట్ ఎదుట వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ కొత్తగా ధర్నా చౌక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరసనలు తెలియజేయాలనుకునే వారు ముందస్తుగా పోలీస్ శాఖ ద్వారా అనుమతి తీసుకుని కొత్తగా ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ప్రాంతంలో నిరసన చేపట్టాలని సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద, పాత కలెక్టరేట్ ప్రధాన రహదారికి ఆనుకుని నిరసనలు నిర్వహిస్తుండడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొత్తగా ధర్నా చౌక్ కోసం స్థలాన్ని కేటాయించామన్నారు. ఇక నుండి నిరసనలు తెలిపే వారు ముందుగా పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకుని కొత్తగా కేటాయించిన ధర్నా చౌక్ స్థలంలో నిరసనలు తెలపాలని సూచించారు. కొత్త ధర్నా చౌక్ ప్రదేశంలో నిరసనలు తెలిపే వారి కోసం అవసరమైన సదుపాయాలు కూడా కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, ముందస్తు అనుమతితో కొత్తగా ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ప్రదేశంలోనే నిరసనలు తెలుపాల్సి ఉంటుందని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఈ తరహా ఉల్లంఘనలకు సంబంధించి మూడు కేసులు నమోదయ్యాయని తెలిపారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, సౌత్ తహశీల్దార్ బాలరాజు తదితరులు ఉన్నారు.

